క్లుప్తంగా

గ్రామదేవతకు చల్లదనం



గ్రామదేవత ఆలయం వద్ద భక్తులు

గార: కళింగపట్నం పంచాయతీ నగరాలపేట గ్రామదేవత అసిరితల్లికి మంగళవారం చల్లదనాన్ని నిర్వహించారు. ఏటా వ్యవసాయ పనులు పూర్తయిన తరువాత అమ్మవారికి ముర్రాటలు, మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి ముర్రాటను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి చల్లదనం చేశారు.

రోడ్డు ఆక్రమణపై నిరసన



బ్రాహ్మణవీధి రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

రణస్థలం: మండల కేంద్రంలోని జే.ఆర్.పురం పంచాయతీలో గల బ్రాహ్మణవీధిలో రహదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆ వీధి వాసులు మంగళవారం నిరసన చేపట్టారు. బీజేపీ నాయకుడు రాజేంద్రప్రసాద్ ఇంటి ముందు మట్టి వేయడం వల్ల రహదారి తగ్గిపోయి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికారులు చొరవ తీసుకుని రహదారిని వెడల్పు చేయాలని కోరారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి దేవమ్మలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

'వై ఏపీ నీడ్స్ జగన్'పై శిక్షణ నేడు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం కుశాలపురం బైపాస్ కూడలి వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.

నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: తమ్మినాయుడుపేట గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి రూ.4 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ పంచాది నరసింహారావు, ఎంపీటీసీ సభ్యుడు వావిలాపల్లి రామారావు, వైస్ సర్పంచ్ యండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం కుడి కాలువ పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న ఎంపీపీ, నాయకులు

ఎచ్చెర్ల: మండలంలోని నారాయణపురం కుడి కాలువను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం పరిశీలించారు. పెద్దకొంగరాం, పొన్నాడ, బొంతలకూడూరు గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని రైతుల విజ్ఞప్తి మేరకు కాలువను పరిశీలించడం జరిగిందని ఎంపీపీ అన్నారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికను ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పొన్నాడ సర్పంచ్ నేతింటి నీలమప్పుడు, ఎంపీటీసీ సభ్యుడు అల్లు రాజారావు, కొంగరాం సర్పంచ్ గుండ రవి, అలపన అప్పలస్వామి, నక్క జగదీష్, గారయ్య, గంగు ఎర్రంనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజ్‌లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులకు ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. వైద్యులు రాజేష్, అమృత, ప్రత్యూష వైద్య సేవలు అందజేశారు.

ఖాజీపేటలో వైద్య శిబిరం

శ్రీకాకుళం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఖాజీపేటలో బుధవారం నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

రణస్థలం:

ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని కృష్ణాపురం గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలకు రావాడ పీహెచ్‌సీ వైద్యులు ధర్మాన సుమన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 276 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. 17 మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నందున శస్త్ర చికిత్సలకు శ్రీకాకుళం రిఫర్ చేశారు. 90 మందికి కంటి పరీక్షలు చేసి ఇందులో 40 మందికి కళ్లద్దాలు అందజేశారు. 14 మందికి కంటి శస్త్ర చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిఫర్ చేశారు. పాతర్లపల్లి వైద్యులు కృష్ణచైతన్య, వైద్య సిబ్బంది, జెడ్పీటీసీ టొంపల సీతారాం, ఎంపీడీఓ రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: కృష్ణాపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

లావేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ అనురాధ, లావేరు ఎంపీడీఓ సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. 264 మందికి వైద్య తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. వెంకటాపురం సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు, తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది నాని, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు తదితరులు



లావేరు: వెంకటాపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ అనురాధ

'చలో స్టీల్ ప్లాంట్' విజయవంతం చేయాలి

రణస్థలం: విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అక్టోబర్ 5న విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు సీహెచ్ అమ్మన్నాయుడు కోరారు. పైడిభీమవరంలో విశాఖ ఉక్కు రక్షణ బహిరంగ సభ వాల్ పోస్టర్ల (చలో స్టీల్ ప్లాంట్)ను ఆవిష్కరించారు. విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు నినాదంతో సాధించుకున్న మణిహారం విశాఖ స్టీల్ ప్లాంట్ అని అన్నారు. లక్ష మందికి ఉపాధి కల్పిస్తూ.. రూ.3లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉందన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం రూ.4980 కోట్లు పెట్టుబడి పెడితే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.54 వేల కోట్లు ఆదాయం సమకూర్చిందన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్మకానికి పెట్టిందన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు సంకల్పంతో స్టీల్ ప్లాంట్ కార్మికులు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు 950 రోజులకు పైగా పోరాడుతున్నారన్నారు.



ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

27న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

రణస్థలం: ఈ నెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమగ్ర ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధమైన ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలను అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో గ్రామస్థాయిలో 18 ఏళ్లు నిండిన వారికి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని 87 మంది బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి, ఫారం-6, 7, 8పై చేర్పులు, మార్పులపై అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి ఓట్ల తొలగింపు ఉండాలన్నారు. సున్నా డోర్ నంబర్ ఉంటే తప్పనిసరిగా సరైన డోర్ నంబర్ వచ్చేలా మార్పులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్లు టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



లావేరు: క్రీడాకారులతో హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు

లావేరు:

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని లావేరు హైస్కూల్‌కు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం పి జగన్నాథరావు అన్నారు. హైస్కూల్‌లో ఎంపికైన విద్యార్థులు, పీడీ రవికుమార్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో, బేస్‌బాల్, స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



ఎచ్చెర్ల క్యాంపస్: క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. అండర్–14 త్రోబాల్ క్రీడాంశంలో ఎం.షర్మిల, అండర్–17 త్రోబాల్ విభాగంలో బి.ప్రశాంతి ఎంపికయ్యారు. వీరిని పాఠశాలలో హెచ్‌ఎం ఎం.లక్ష్మణరావు, పీడీ ఎం.స్వీటీ, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు

రణస్థలం: ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధ్యమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు అన్నారు. రైతాంగ వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్ లఖింపూర్‌ఖేరి రైతుల నిరసన ప్రదర్శనపై కేంద్ర మంత్రి కుమారుడు కారుతో తొక్కించిన సంఘటనకు ఏడాది పూర్తయిందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల పిలుపుమేరకు బ్లాక్ డే సందర్భంగా పైడిభీమవరం సీఐటీయూ కార్యాలయంలో మగళవారం సభ నిర్వహించారు. సభకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.అమ్మన్నాయుడు అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, జిల్లా కోశాధికారి అల్లు సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలమల రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

362 మందికి వైద్య పరీక్షలు


శ్రీకాకుళం రూరల్: వప్పంగి గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 362 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ చిరంజీవి నాయుడు తెలిపారు. అలాగే ల్యాబ్, రక్త, సుగర్,కిడ్నీ తదితర పరీక్షలను నిర్వహించినట్టు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ విభాగపు అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా రవికుమార్, వైద్యులు జగదీష్, వెంకటేష్, చాందిని పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భద్రమ్మతల్లికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని భద్రమ్మతల్లి ఆలయంలో మంగళవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి ముర్రాటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



ప్రత్యేక అలంకరణలో భద్రమ్మతల్లి

శక్తిపథ ఆంజనేయునికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని జగన్నాథస్వామి ఆలయంలో కొలువైన శక్తిపథ ఆంజనేయస్వామికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంట వంశానికి చెందిన అర్చకులు స్వామివారికి అభిషేకాలు, పూజలు అనంతరం అలంకరణ చేశారు.



పూజలందుకున్న స్వామివారు

బకెట్లు, మగ్గులు వితరణ



బకెట్లు, మగ్గులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనురాగ నిలయంలోని చిన్నారులు, వృద్ధులకు ఎలియన్స్ మిత్ర క్లబ్ సభ్యులు బకెట్లు, మగ్గులు, పంచెలు, తువ్వాళ్లు, నిత్యావసర సరుకులు మంగళవారం వితరణ చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు వారిని అభినందించారు. చార్టెడ్ అకౌంటెంట్ వి.ఎం.రావు, రిటైర్డ్ వాణిజ్యపన్నులశాఖ అధికారి సూర్యప్రకాశరావు, క్లబ్ సభ్యులు, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

అనురాగ నిలయానికి రూ.25 వేలు విరాళం

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతాకల్యాణ్ అనురాగ నిలయానికి రిటైర్డు టీచర్ డి.సూర్యకాంతం రూ.25 వేలు విరాళంగా మంగళవారం అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్, కమిటీ సభ్యులు ఆమెను అభినందించారు.



విరాళం అందజేస్తున్న సూర్యకాంతం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులు

శ్రీకాకుళం న్యూకాలనీ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీకాకుళం జిల్లా నుంచి ముగ్గురు నాయకులకు అవకాశం లభించింది. ఈమేరకు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటు పురందేశ్వరి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా నుంచి అట్టాడ రవిబాబ్జి, శవ్వాన ఉమామహేశ్వరి, ఎంబీజీ నాయుడులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. వీరి నియామకం పట్ల జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలం, సీహెచ్‌డీ గాంధీ హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

- ధర్మాన ప్రసాదరావు

గార: ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కె.మత్స్యలేశం సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ముందుగా నమోదు కేంద్రం, రిజిస్ట్రేషన్, బీపీ పరీక్ష, వైద్యుల పర్యవేక్షణ, ప్రత్యేక వైద్యుల పరిశీలన, ఆరోగ్యశ్రీ కేంద్రంలో నమోదు, మందుల సరఫరా వంటి పలు విభాగాలను పరిశీలించారు. అక్కడి రోగులతో మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. విద్య, వైద్యం ప్రథమ ప్రాధాన్యాలుగా ప్రభుత్వం ఎంచుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు రంగాలకు అధికంగా నిధులు మంజూరు చేశామన్నారు. పాలనలో వస్తున్న మార్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి, మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, సర్పంచ్ బి.లలిత, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



గార: నేత్ర వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: హైదరాబాద్‌కు చెందిన కాసుల చిత్రకళ ఆకాడమీ ఆధ్వర్యంలో ఈ ఏడాది జులైలో చిత్రకళ పోటీలు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో ముద్దాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. చిత్రాలను పోస్టల్ ద్వారా నిర్వాహకులకు చేరవేశారు. 17 మంది విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు ప్రకటించి, పోస్టల్ ద్వారా పాఠశాలకు పంపించారు. విద్యార్థులను హెచ్‌ఎం మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పైడి శ్రీనివాసరావు, నాగలక్ష్మి, పద్మజ, గణపతిరావు మంగళవారం అభినందించారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు

- వమరవల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

గార: సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వమరవల్లి పంచాయతీలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథఖాలను అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సులకే ప్రాధాన్యత ఇచ్చేవారని, ఈ ప్రభుత్వంలో పార్టీ, కులం, మతం, రాజకీయ సిఫార్సులు అవసరం లేకుండానే లబ్ధి చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో సుగ్గు మధురెడ్డి, సుగ్గు లక్ష్మీనృసింహాదేవి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీసీ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, అరవల రామకృష్ణ, మార్పు పృథ్వీరాజ్, బరాటం నాగరాజు, గొల్లంగి వెంకటేశ్వర్లు ఉన్నారు.



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

ధర్మ ప్రచార వారోత్సవాలకు ధర్మానకు ఆహ్వానం

శ్రీకాకుళం రూరల్: ఈ నెల నాలుగు నుంచి పదో తేదీ వరకూ అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహించే ధర్మ ప్రచార వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు దేవస్థానం తరఫున ఆహ్వాన పత్రికను మంగళవారం పెదపాడు క్యాంప్ కార్యాలయంలో కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ ఈవో హరిసూర్యప్రకాశ్, కమిటీ సభ్యులు మండవల్లి రవి, లుకలాపు గోవింద, దుక్క గన్నిరాజు, మైలపల్లి లక్ష్మి ఉన్నారు.



ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన తదితరులు

ఆదర్శనీయులు పాపారావు మాస్టార్

అరసవల్లి: జిల్లా పరిషత్ సీఈవో ఆర్.వెంకట్రామన్ తండ్రి పాపారావు ఇటీవల మృతి చెందారు. దీంతో సీఈవో బంగ్లాకు మంత్రి ధర్మాన ప్రసాదరావు మంగళవారం సాయంత్రం వెళ్లి వెంకట్రామన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాపారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపారావు మాస్టార్ ..తన వృత్తిలో ఎందరినో ప్రయోజకుల్ని చేసి ఆదర్శనీయుడుగా గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు. మంత్రి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులుఅంబటి శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్ ఉన్నారు.



పాపారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన

నైరాలో గ్రామసభ

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని నైరా గ్రామంలో మంగళవారం సర్పంచ్ అరవల రామ్ ప్రతాప్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పథకం నూతన బడ్జెట్ వివరాలు, చేయాల్సిన కొత్త పనులను గ్రామసభలో తీర్మానించారు. ఏపీవో సీతారాం పాల్గొన్నారు.



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం